క్లుప్తంగా

విద్యార్థుల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

సీఎస్‌పురం: కదిరి బాబూరావు వ్యవసాయ ఉద్యాన వన కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మండలంలోని శీలంవారిపల్లిలో మంగళవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ మనోజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్త దాన శిబిరం, క్యాన్సర్ క్యాంప్ రేపు

సీఎస్‌పురం: మండలంలోని కోవిలంపాడులో గురువారం రక్తదాన శిబిరం, క్యాన్సర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ బుజ్జి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తండ్రి వైవీ చినపోలిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ రక్త దాన శిబిరం, క్యాన్సర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) తిరుమల వారి సౌజన్యంతో వైవీ సుబ్బారెడ్డి ఆదేశాలతో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా వైవీ సుబ్బారెడ్డి బ్రదర్స్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు తదితర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

మహారుద్ర పీఠ నిర్మాణానికి సహకరించండి

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మహారుద్రపీఠ నిర్మాణానికి సహకరించాలని ఆలయ వ్యవస్థాపకులు పలుకూరి సుబ్బారావు కోరారు. సుమారు 1111 శివలింగాల ప్రతిష్టాపనకు నిర్ణయించినట్లు ఇందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. విరాళాలు ఇవ్వదలచిన వారు అకౌంటు నెం. 50200071224040, ఐఎఫ్‌సీ కోడ్:హెచ్‌డీఎఫ్‌సీ 0003119, త్రినేత్ర ఫౌండేషన్‌కు పంపాలని కోరారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

గుడ్లూరు: మండలంలోని చెమిడిదిపాడు, గుండ్లపాలెంలో ఉపాధి హామీ పనులను డ్వామా ఏపీడీ సంజీవరావు మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఉపాధిపనులపై సమీక్ష నిర్వహించారు. ఏపీఓ వినయ్, ఈసీ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు హరినారాయణ, మహేష్, చిన్నయ్య పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అవసరం

ఉలవపాడు: ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత అవసరం అని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో మాట్లాడుతూ మహిళలు బ్యాంకులలో నగదు దాచుకోవాలన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ పద్మావతి, వెంకటేశ్వరమ్మ, శ్రీనివాసరావు, మల్లిఖార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

హనుమంతునిపాడు: పక్కా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని ఎంపీడీఓ ఎం.క్రిష్ణారావు అన్నారు. మంగళవారం తిమ్మారెడ్డిపల్లి,పెద్దగొల్లపల్లి గ్రామాల్లో పరిశీలించారు.

కష్టపడి చదివితే మంచి భవిష్యత్

వెలిగండ్ల: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ లభిస్తుందని సీఎంఓ రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని పి. నాగులవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి ఆధ్వర్యంలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎంలు దేవిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెళకువతో ఉత్తమ సాగు

పామూరు: రైతులు పంటల సాగులో మెళకువలు ఎరిగి పంటలను సాగుచేస్తే అధిక దిగుబడులు పొంది వ్యవసాయాన్ని లాభాలబాటలో ఉంచవచ్చని రైతు భరోసా కేంద్రాల జిల్లా వనరులకేంద్రం (డీఆర్‌సీ), ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. అన్నపూర్ణ అన్నారు. మండలంలోని రావిగుంటపల్లె, వగ్గంపల్లె గ్రామాల్లో మంగళవారం పలు సూచనలు చేశారు.

సస్యరక్షణ చర్యలతో చీడపీడల నివారణ

హనుమంతునిపాడు: సమగ్ర సస్యరక్షణ చర్యలతోనే చీడపీడలు నివారణ సాధ్యమని జిల్లా ఆత్మ పీడీ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం నందనవనం, హనుమంతాపురం, వేములపాడు, గొల్లపల్లి, రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఏఓలు శేషమ్మ,గోపి క్రిష్ణా వీఏఏలు, రబ్బాని, ఆంధ్రా కాశయ్య, కొండలు సుప్రజ, కళ్యాణి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందడుగు వేయాలి

కనిగిరి రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందడుగు వేయాలని ఎస్సై కృష్ణ పావని అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, వీడ్కోలు సభ కార్యక్రమం మంగళవారం జరిగింది. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ విద్య తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ పి. రమణారెడ్డి, ఖాశింపీరా, రమణయ్య, హెచ్‌ఎం ప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు


పీసీపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జపన్య

పీసీపల్లి: వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని ఎంపీపీ అత్నాల జపన్య ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. రానున్న వేసవిలో దృష్ట్యా మండలంలో ఏ గ్రామంలోనూ నీటి కొరత లేకుండా చూసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు త్రాగునీటి కోసం అవసరమైతే చలివేంద్రాలను ప్రభుత్వం, దాతల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనికల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీఓ రాంబాబును ఆదేశించారు. ఇంటి పన్ను నూరు శాతం వసూలయ్యేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఈఓఆర్‌డీ మల్లేశ్వరి కోరారు.

గుక్కెడు నీరు ఇప్పించండి సారూ..

స్థానిక జూనియర్ కళాశాలకు , కేజీబీవీ వెళ్లే పాఠశాల విద్యార్థుల కోసం సమీపంలో ఒక మంచి నీటి కుళాయి ఏర్పాటు చేయాలని గత 4 సంవత్సరాల నుంచి కోరినా ఫలితం లేదని సర్పంచ్ మరియమ్మ వాపోయింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మోహన్‌రావును విద్యార్థుల కోసం ఒక ట్యాప్ ఏర్పాటు చేయమని ఎంపీటీసీలు, సర్పంచ్ కోరినా వినడం లేదని ఇప్పటికైనా స్పందించిన మంచి నీటి కుళాయి ఏర్పాటు చేయాలని కోరారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ చెరుకూరి సతీష్, పంచాయతీ రాజ్ ఏఈ తిరుపాలయ్య, వెటర్నరీ అధికారి పేరయ్య, విద్యుత్ ఏఈ లక్ష్మీ ప్రసన్న, హెచ్ఈఓ అక్బర్ బాషా, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు


సింగరాయకొండలో విజయోత్సవ వేడుకలో పాల్గొన్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుతో రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి విమర్శకుల నోళ్లు మూయించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు విజయోత్సవ సభను మంగళవానం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. వరికూటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. వైఎస్ జగన్ పరిపాలనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. దేశంలోనే ప్రముఖ పారిశ్రామికవేత్తలైన ముఖేష్ అంబానీ, కేఎం బిర్లా, సంజీవ్ బజాజ్, నవీన్ జిందాల్ లాంటి వారు సదస్సుకు హాజరైనా టీడీపీ నేతలు దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు హయాంలో 40 వేల కంపెనీలు తీసుకొచ్చి 4లక్షల మందికి ఉద్యోగాలిచ్చామని లోకేష్ డప్పు కొడుతున్నాడని, ఆ కంపెనీలు ఎక్కడున్నాయో చెబితే బాగుంటుందన్నారు. పచ్చ మీడియా, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవని ఎమ్మెల్యే స్వామి ఆరోపిస్తున్నాడని, ఆయన స్వగ్రామం నాయుడుపాలెంతో పాటు చుట్టుప్రక్కల అన్ని గ్రామాల్లో 11 మంది చొప్పున ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ ఏపూరి శ్రీనివాసులు, మండల సచివాలయ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, షేక్ పటేల్, పాకనాటి సుబ్బారెడ్డి, షేక్ సలీంబాషా, శ్రీహరిరెడ్డి, గౌరవరపు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు పార్టీ నేతలతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రపంచ వ్యాపార దిగ్గజాలను విశాఖకు ఆహ్వానించి 352 ఒప్పందాలు కుదుర్చుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందని హరిబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, గొల్లపూడి సునీత, వాకా బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు బొడ్డు వాసంతి, ప్రభుదాసు, తన్నీరు చిన్నవీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో కేక్ కట్ చేస్తున్న చింతపల్లి హరిబాబు, పార్టీ నాయకులు

కొండపి: ఏపీలో అభివృద్ధిని కొంత పుంతలు తొక్కిస్తూ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు అన్నారు. వైజాగ్‌లో ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు విజయవంతమైన సందర్భంగా కొండపి పంచాయతీ అతిథి గృహం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కె బాబూరావు, పోదవరం సొసైటీ అధ్యక్షుడు ఎం.గోవిందుక్రిష్ణమూర్తి, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోట్లింగయ్య, ఆరికట్ల హరినారాయణ, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, పోకూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కొండపిలో కేక్ కట్ చేస్తున్న గోగినేని వెంకటేశ్వరరావు తదితరులు

పొన్నలూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామిక విప్లవం మొదలైందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంతో మంగళవారం పొన్నలూరులో వైఎస్సార్ సీపీ నేతలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు అనుమోలు ప్రసాద్, ఎస్‌కే చినమస్తాన్, దాసరి రవి, నవులూరి మధు, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, కుంకు మాల్యాద్రి, గొడపేరు విజయ్, చెరుకూరి చంద్రశేఖర్, నవులూరి ప్రసాద్, జడ భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ఘనంగా మహిళా దినోత్సవం

పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

కనిగిరి రూరల్: పరిసరాల, వ్యక్తి గత పరిశుభ్రత తోనే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని ఏపీ మాస్ కోఆర్డినేటర్ సత్యన్నారాయణ అన్నారు. స్థానిక మెప్మా కార్యాలయంలో నీరు పారిశుద్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా స్థానిక కార్యక్రమంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. మెప్మా టీఎంసీ రఘు, వైకేపీఎం జీవరత్నం, సీవోలు సురత్న, దీప్తి, చైతన్య, పట్టణ మహిళా సమాఖ్య కార్యదర్శి రాధమ్మ ఆర్పీలు పాల్గొన్నారు. రాధమ్మ, సీనియర్ ఆర్పీ ఎస్‌కే ఖాతూన్‌బీలను ఘనంగా సన్మానించారు.


కనిగిరి: మెప్మా కార్యాలయంలో మహిళా దినోత్సవం

హనుమంతునిపాడు: ముప్పళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలువ విజయలక్ష్మిని ఆ పాఠశాల మహిళా ఉపాధ్యాయుల, ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. మహిళా దినోత్సవం ప్రత్యేకత గురించి వివరించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: విద్యార్థి దశ నుంచే చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. విద్యా హక్కు చట్టం, మహిళా చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, దిశ యాప్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా ఉపాధ్యాయినిలకు, సిబ్బందికి ఘనంగా సన్మానించారు. గుడ్ హెల్ప్ ప్రతినిధి రమేష్, నవకుమార్, హెచ్‌ఎం ప్రసాద్‌రావు, సంజీవి, పల్లా కోటి రత్నం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్నులు, ప్యాడ్లు అందజేత


పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఆంజనేయులు, ప్రిన్సిపాల్


పామూరు: సామగ్రి అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

వలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం కస్తూర్బా పాఠశాలలో 104 మంది విద్యార్థులకు మంగళవారం పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. పోలినేనిపాలెం 10వ వార్డు స్వతంత్ర్య అభ్యర్థి యండ్లూరి ఆంజనేయులు తన సొంత నిధులతో సమకూర్చారు. ప్రిన్సిపాల్ గోవర్ధని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు..

పామూరు: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని వాసవీ వనితాక్లబ్ అధ్యక్షురాలు బచ్చు ఝాన్సీ, వాసవీక్లబ్ అధ్యక్షుడు దరిశి వెంకట మనోహర్ అన్నారు. స్థానిక విద్యాలయంలో మంగళవారం విద్యాలయం ఎస్‌వో మండ్లా శైలజ అధ్యక్షతన ప్యాడ్‌లు తదితర పరీక్ష సామగ్రి అందజేశారు. ఇమ్మడిశెట్టి సుజాత, గోష్ఠు అరుణకుమారి, ఉపాధ్యాయినులు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

వలేటివారిపాలలెం: టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మండల రిసోర్స్ పర్సన్ సందర్శించారు. బడేవారిపాలెంలో 2 ప్రభుత్వ పాఠశాలను అలాగే నూకవరం గ్రామంలోని విద్యార్థుల ప్రగతిని పర్యవేక్షించారు. ఎలా బోధించాలో తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య,సుభాషిణి, పరమానందం పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

కనిగిరి రూరల్: త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లకు వెబ్ సిస్టంపై అవగాహన కార్యక్రమం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఆర్డీఓ కె. సందీప్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి భరద్వాజ్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణ, వెబ్ క్యాస్టింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


కందుకూరు:29వ వార్డు దూబగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కందుకూరు అర్బన్: ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని, ఉపాధ్యాయ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. నెల్లూరు జిల్లా బీసీఎస్ అధ్యక్షుడు జాజులు కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, ఎస్.కె. రఫీ, రావులకొల్లు బ్రహ్మానందం, గణేషం గంగిరెడ్డి, చింతపూటి మోహన్‌రావు, మేడా మల్లికార్జున, చెంచురామయ్య, పాశం కొండయ్య, పల్నాటి చెన్నయ్య, దాసరి మాల్యాద్రి, పబ్బిశెట్టి శివ, మూసా, హారూన్, ఖాదర్‌బాషా, శ్రీకాంత్, ఎస్.కె. సుల్తాన్, తానికొండ హరిబాబు, ఎస్.కె మహబూబ్ బాషా, అల్లాభక్షు, నరసయ్య, రహీం, రేణమాల మహేష్, ముజీబ్, ఆదిలక్ష్మి, దాసరి బాలాజీ, బోగిశెట్టి దత్తాత్రేయ, తన్నీరు రమేష్, ఉచ్చులూరి రవీంద్ర పాల్గొన్నారు.

పామూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు చోట్ల తూర్పు రాయలసీమ వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు ఓటువేయాలని మంగళవారం అభ్యర్థించారు. కల్లూరి రామిరెడ్డి, చాంద్‌బాషా, యాదాల వెంకట సాయికిరణ్, ఖాదర్‌బాషా, గట్లా విజయబాస్కర్ రెడ్డి, కొత్తూరి రవి, సుబ్రమణ్యం, జగదాబి సునీల్, జిలాని, మిరియం రామారావు, మంచికంటి మధు, శ్రీరాం శ్రీను, పబ్బతి సూరి, గాజులపల్లి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

లింగసముద్రం: మండలంలోని అంగిరేకులపాడు, అన్నెబోయినపల్లె గ్రామాల్లో పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు, పార్టీ కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, సర్పంచ్ దామా సీతారామయ్య, నాయకులు చీమల శ్రీను, అల్లం అంజయ్య, బత్తిన మధు, పంగా చెన్నపనాయుడు, మందా కొండయ్య, జడ బెన్నీ, బండ్లమూడి నరసింహ, బోడ రమణయ్య, జడ ఏసయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఉలవపాడు: కరేడు పెదపల్లెపాలెంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి మద్దతుగా వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు కేశవరపు జాలిరెడ్డి, టీచర్స్ గిల్డ్ నాయకులు ప్రభాకరరెడ్డి ప్రచారం జరిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. శింగారెడ్డి, ధనకోటి, చంద్రశేఖర్, రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

గుడ్లూరు: పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ గుడ్లూరు, చెమిడిదిపాడులో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ పులి రమేష్, జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, కాపులూరి క్రిష్ణయాదవ్, బిల్లా రమణయ్య, సర్పంచ్‌లు చిత్తారి మల్లిఖార్జున హైమావతి, శంకర్, చిట్టేల సుధాకర్, రాఘవ, సూర్యనారాయణ, చిట్టేల సురేష్, షాకీర్, చిట్టేల రవీంద్ర, అంజిరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కందుకూరు: స్థానిక 29వ వార్డు నాంచారమ్మకాలనీ పరిధిలో కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాశం కుమారితోపాటు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, నాయకులు కొండయ్య, పల్నాటి చెన్నయ్య, పాడపాటి నాగేశ్వరరావు, మేడా మల్లిఖార్జున, బోగిశెట్టి దత్తాత్రేయ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వాకా వెంకటరెడ్డికి ఘన సన్మానం


ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని సన్మానిస్తున్న జంకె వెంకటరెడ్డి తదితరులు

మర్రిపూడి: వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన మర్రిపూడి మండల ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఇతర నాయకులు మంగళవారం స్థానిక ఎంపీపీ చాంబర్‌లో ఘనంగా సన్మానించారు. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జిగా వాకా వెంకటరెడ్డిని నియమించడం అభినందనీయమని జంకె వెంకటరెడ్డి అన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కదిరి భాస్కర్, సీనియర్ నాయకులు ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, వాకా సుబ్బారెడ్డి, తూగట్ల నర్సారెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సానికొమ్ము సాంబశివారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, మీగడ ఈశ్వర్‌రెడ్డి, కోంద్రు ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరికూటి

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ బలపరచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాకింగ్ చేస్తున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఆ తర్వాత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, మిరియం సుధాకర్, మాలె ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత డీపీఓ కోటిలింగారావుకు నివాళి


కోటిలింగారావుకు నివాళులర్పిస్తున్న సభ్యులు

టంగుటూరు: టంగుటూరు గ్రామానికి చెందిన విశ్రాంత డీపీఓ తలారి కోటిలింగారావు మంగళవారం మృతి చెందారు. 1999లో కర్నూలు జిల్లా పంచాయతీ అధికారిగా కోటిలింగారావు పదవీ విరమణ చేశారు. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ప్రెసిడెంట్ శిఖా ఇశ్రాయేలు, కార్యదర్శి మౌలా సాహెబ్, ట్రెజరర్ తలారి యేసురత్నం, గౌరవ అధ్యక్షుడు చక్కా రాజేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

పృథులగిరి ఆదాయం రూ.6.98 లక్షలు

మర్రిపూడి: పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో హుండీ ఆదాయం రూ.6,98,788 వచ్చినట్లు ఈఓ బి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గత ఏడాది కానుకల రూపంలో రూ.7,54,694 రాగా, ఈ ఏడాది రూ.6,98,788 వచ్చిందని వివరించారు.

నేడు లక్ష్మీజయంతి వేడుకలు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం లక్ష్మీజయంతి సందర్భంగా రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి తెలిపారు. జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా హోలీ వేడుకలు

వలేటివారిపాలెం: మండలంలోని అత్తంటివారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ (2)లో మంగళవారం హోలి వేడుకలు నిర్వహించారు. సీడీపీఓ మాధవి సూచనలు మేరకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు భారతి, రాధ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు వాళ్ల తల్లిదండ్రులు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సీఎస్‌పురం: యోగా ఆరోగ్యానికి మంచిదని కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ బుజ్జి అన్నారు. ఇటీవల అధికంగా గుండెపోటు మరణాలు సంభవిస్తున్న తరుణంలో మంగళవారం కోవిలంపాడు సచివాలయం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మిట్టపాలెంలో పంచాయతీ ప్రజలకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో వయసుతో తేడా లేకుండా గుండె పోటు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిని నుంచి రక్షణ కోసం యోగా చేయడం ఎంతో అవసరమని అన్నారు. ఏఎస్‌ఎం రమ, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికపై సమావేశం

వలేటివారిపాలెం: త్వరలో జరగబోయే స్థానిక ఎంపీటీసీ ఎన్నిక నిర్వహణలో భాగంగా మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఓటర్లు జాబితా, పోలింగ్ స్టేషన్లు ఇతర అంశాలపై చర్చ నిర్వహించారు. టీడీపీ నుంచి మాదాల లక్ష్మీనరసింహం, బీజేపీ నుంచి రాజేష్, వైఎస్సార్ సీపీ తరఫున మాల్యాద్రి , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.